క్లుప్తంగా

నవరాత్రి ఉత్సవాల్లో హోంమంత్రి



హన్మకొండ: రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావును హనుమకొండ హంటర్ రోడ్డులోని స్వగృహంలో రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో హోంమంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ కుటుంబ సభ్యులు వొడితల సరోజినీదేవి, డాక్టర్ షమిత, వొడితల ఇంద్రనీల్, డాక్టర్ శంసిత పాల్గొన్నారు.

లక్ష్మీసహస్ర మహాయాగం



హన్మకొండ కల్చరల్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అగ్రతి గజానన మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ సహస్ర మహాయాగాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. హనుమకొండ ఎక్సైజ్‌కాలనీ ఫేజ్-2లో ప్రముఖ జోతిష్య వాస్తు పండితుడు సౌమిత్రి లక్షణాచార్యులు ఆధ్వర్యంలో దేవనాథ రామానుజ జీయర్‌స్వామి పర్యవేక్షణలో యాగం నిర్వహించారు.

మండపాల వద్ద అన్నదానాలు

వరంగల్: హనుమకొండ కొత్తూరులో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల సందర్భంగాఅమ్మవారికి శుక్రవారం 9రకాల నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు సూర మహేష్, చరణ్‌రాజ్, లక్ష్మీనారాయణ, అన్వేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో..

మడికొండ: మడికొండ చౌరస్తాలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు కేఆర్.నాగరాజు పాల్గొని దుర్గామాతకు పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు మద్దెల కుమార్, భాస్కర్, దుబాషి పద్మరావు, రొడ్డ దయాకర్, నరేష్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

66వ డివిజన్‌లో..

హసన్‌పర్తి: 66వ డివిజన్ పరిధిలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో, గాంధీనగర్, ఎల్లాపురం గ్రామాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారికి ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, నాయకులు పిట్టల కుమారస్వామి, చంద్రమోహన్, వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, పెద్దమ్మ శ్రీనివాస్, గిన్నారపు రవీందర్, గొరిశెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

నయింనగర్: హనుమకొండ పద్మాక్షి సిద్దేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, సోమవారం దసరా, రావణ వధ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని విజయదశమి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పేరుతో ఉత్సవాలు, ఏర్పాట్లపై ఆంక్షలు విధించడం సమంజసం కాదని అన్నారు. ఉపాధ్యక్షుడు చీకటి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పులగండం రాజారాం, సాంబరాజ్ రాజ్‌కుమార్, పులి రజనీకాంత్, మారెపెల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజు



హసన్‌పర్తి: యూత్ కాంగ్రెస్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడిగా సీతంపేటకు చెందిన బాషబోయిన రాజుయాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లి రంగనాథ్ ప్రకటించారు.

మహిళ దుర్మరణం

హసన్‌పర్తి: గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ఓ గుర్తు తెలియని మహిళ దుర్మరణం చెందిన సంఘటన కోమటిపల్లి రైల్వే గేట్ సమీపంలో శుక్రవారం జరిగింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సదరు మహిళ వయస్సు 55 - 60లోపు ఉంటుందని తెలిపారు. వివరాలకు 99594 25483 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

తనిఖీల్లో నగదు స్వాధీనం

ఖిలా వరంగల్: వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై ఆర్టీఏ జంక్షన్‌లో పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో ప్రయాణిస్తున్న ఎస్‌డీ.హసియా వద్ద రూ.88 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణవేణి, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ సంబురాల్లో భాగంగా ఏడవరోజు శుక్రవారం వేపకాయల బతుకమ్మను పురస్కరించుకుని నగరవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పలు ప్రాంతాల్లో వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటిని ఒకచోటుకు చేర్చారు. వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. - సాక్షి నెట్‌వర్క్



బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో..



హనుమకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉద్యోగులు



హనుమకొండ బస్‌స్టేషన్‌లో బతుకమ్మ ఆడుతున్న ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత, మహిళా ఉద్యోగులు



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బతుకమ్మతో మహిళా ఉద్యోగులు



శివనగర్‌లోని ఆర్యవైశ్య భవనంలో బతుకమ్మలతో ఆర్యవైశ్య మహిళలు

బహుజనుల విముక్తి లక్ష్యంగా మేనిఫెస్టో



మేనిఫెస్టో ప్రతులను ఆవిష్కరిస్తున్న బాధ్యులు

హన్మకొండ: అగ్రవర్ణాల దోపిడీ పాలన నుంచి బహుజనుల విముక్తి లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మేనిఫెస్టోను రూపొందించారని ఆ పార్టీ వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్ అన్నారు. ఈమేరకు హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో మేనిఫెస్టో ప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. బీఎస్పీ గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధి మార్క రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సునీల్ మాట్లాడుతూ తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రవీణ్‌కుమార్ 10హామీలను ప్రకటించారని వెల్లడించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదారపు రవికుమార్, జిల్లా మహిళా కన్వీనర్ బోసు రాజేశ్వరి, చాతల్ల వేణుగోపాల్, సిరికొండ లత, వేల్పుల శంకర్, ధన్‌రాజ్, యువకిషోర్, నాగరాజు, సాయిలు, శ్రీను, రాజు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో బీజేపీ జెండా ఎగురవేస్తాం



ర్యాలీలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

వరంగల్ చౌరస్తా: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేస్తామని, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఇంటికి పరిమితం చేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. వరంగల్ 26వ డివిజన్‌లోని గిర్మాజీపేట ఎల్లమ్మగుడి నుంచి ఇంటింటా ప్రచారంతోపాటు పలు డివిజన్లలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రదీప్‌రావు అడిగి తెలుసుకున్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ తిలక్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌ను రైల్వే కాంట్రాక్టర్ మిట్టపల్లి రవీందర్ శుక్రవారం ప్రారంభించారు. కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

‘వల్లంపట్ల’ సేవలు మార్గదర్శకం



మొక్కలను అందజేస్తున్న ప్రతినిధులు

విద్యారణ్యపురి: వల్లంపట్ల నాగేశ్వర్‌రావు కవిగా, కళాకారుడిగా, వనప్రేమిగా, పర్యావరణ, విద్యా, సామాజిక ఉద్యమకారుడిగా సమాజానికి అందిస్తున్న సేవలు భావితరానికి మార్గదర్శకం అని ప్రముఖ సామాజిక వేత్త మల్లామారి రమేష్ అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు 68వ జన్మదిన వేడుకలను హనుమకొండలోని టీచర్స్‌కాలనీలో ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావుతోపాటు ఆయన సతీమణి పద్మజను పలువురు సన్మానించి మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షుడు అమరవాది సారంగపాణి, పర్యావరణ వేత్త రతన్‌సింగ్ ఠాకూర్, ఆచార్య కృష్ణమాచారి, వల్లంపట్ల ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి మ్యాకల సూరయ్య, వల్లంపట్ల శ్యాంసుందర్, మేడి సురేష్, రవి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను సాధించుకుందాం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాజీపేట అర్బన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణకు చేపడుతున్న రథయాత్రకు ఘన స్వాగతం పలికి ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని ఎమ్మెస్పీ పశ్చిమ ఇన్‌చార్జ్ చిలువేరు ఆశీర్వాదం మాదిగ అన్నారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆశీర్వాదం మాట్లాడారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టేలా ఒత్తిడి తెచ్చేందుకు రథయాత్రను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈనెల 23వ తేదీన జిల్లాకు రథయాత్ర వస్తుందని అన్నారు. నాయకులు అక్కనుకుంట్ల వెంకటస్వామి, సారంగపాణి, శంకర్, అనూష, రజిత, కోమల పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాగపురి సంజయ్ బాబు

కరీమాబాద్: వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో సోమవారం నిర్వహించనున్న దసరా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు కోరారు. కరీమాబాద్ ఆదర్శ పరపతి సంఘం భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పూర్వీకుల నుంచి రంగలీల మైదానంలో రావణవధ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అయితే, ఈసారి ఎన్నికల కోడ్ సాకుతో ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం అందకున్నా స్థానికులు, దాతల సహకారంతో వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం



మాట్లాడుతున్న డాక్టర్ నరసింహారెడ్డి

హన్మకొండ / వరంగల్: హనుమకొండ అంబేడ్కర్ కూడలిలో ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌ను సీనియర్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ నిపుణుడు డాక్టర్ ఏ.నరసింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది హనుమకొండలో ఏర్పాటు చేసిన పూర్తిస్థాయి ఐవీఎఫ్ కేంద్రమని అన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గాజీరావు మాట్లాడుతూ ఈ ఫెర్టిలిటీ సెంటర్ దేశంలో 33వది, తెలంగాణలో 12వదని, వరంగల్‌లో రెండోదని వివరించారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ వద్ద ఆండ్రోలైఫ్ పేరుతో ప్రత్యేక పురుష సంతానోత్పత్తి కేంద్రాలున్నాయన్నారు. వివరాలకు 99591 54371, 99853 10069 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ, వరంగల్, హనుమమకొండ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యారావు, డాక్టర్ అంజనీదేవి, డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



దర్గాను దర్శించుకుంటున్న జబ్బార్, ముస్లింలు

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అబ్దుల్లా ఖాసీం షాహిద్ దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ.జబ్బార్ అన్నారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఏకశిలనగర్‌లోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్లా ఖాసీం షాహిద్ దర్గా అభివృద్ధి కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపుకోసం దర్గాలో ప్రార్థనలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాషుక్ అలీ, హసన్ అలీబేగ్, దస్తగిరి, వాహిద్, ఎండీ.సర్వర్, ఇబ్రహీం, జాకీర్, యూసుఫ్, రెహన్ పాషా, గౌస్‌పాషా, మత పెద్దలు పాల్గొన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి



బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభిస్తున్న చీఫ్‌విప్

విద్యారణ్యపురి: విద్యార్థులు, యువత చదువుతోపాటు తమకు ఇష్టమైన క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు శుక్రవారం ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, హనుమకొండ జేఏసీ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్, కార్యదర్శి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు సముద్రాల అనిల్, శివరాత్రి కరుణాకర్, సంగాల ప్రణయ్, ఎనగంటి రామకృష్ణ, కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నియామక పత్రం అందజేస్తున్న యాదవరెడ్డి

విద్యారణ్యపురి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి సూచించారు. హనుమకొండలో 8వ డివిజన్ బీఆర్ఎస్‌వీ నూతన అధ్యక్షుడిగా నలుబోతు కార్తీక్‌తోపాటు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సమావేశంలో డివిజన్ ఇన్‌చార్జ్ సారంగపాణి, బాధ్యులు నలుబోలు సతీష్, బీఆర్ఎస్‌వీ డివిజన్ ఇన్‌చార్జ్ బైరపాక ప్రశాంత్, రాకేష్ యాదవ్, కల్యాణ్, యూత్ జనరల్ సెక్రటరీ కూచన సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..



కరీమాబాద్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కరీమాబాద్: పార్టీలోని ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ అన్నారు. 44వ డివిజన్ సింగారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, పాక్స్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడిన రెవెన్యూ ఉద్యోగి చుంచు రవీందర్ బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ప్రశాంత్‌నగర్‌లో శుక్రవారం జరిగిన కార్యకమంలో ఆయనకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్, మాజీ సర్పంచ్ మదన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్‌రెడ్డి, శంకర్, భగత్, డివిజన్ ఉపాధ్యక్షుడు సదానందం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండేటి శ్రీధర్

హసన్‌పర్తి: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం నిరూప్‌నగర్ తండాకు చెందిన రూప్‌సింగ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలన నిజాంను మరిపిస్తోందని ఎద్దేవాచేశారు. ప్రధాని మోదీ పాలనకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. డివిజన్ అధ్యక్షుడు నాగవెల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు తక్కళ్లపల్లి అమృతరావు, మహేందర్, ప్రవీణ్, శరత్, రాజు, విజయ్, స్వామి, రాజు, అజయ్, సుమన్, అనిల్ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



ఎంజీఎం ఆస్పత్రి ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవి ఆలయంలో..



ఎక్సైజ్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో పద్మావతి అమ్మవారు



వరంగల్ శృంగేరి శంకర మఠంలో..



వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో చండీహోమంలో పాల్గొన్న భక్తులు



కాజీపేట శ్వేతార్క ఆలయంలో సరస్వతీమాతకు పూజలు చేస్తున్న భక్తులు



కడిపికొండలోని చంద్ర మౌళేశ్వర ఆలయంలో..



మహంకాళి ఆలయంలో కుంకుమ పూజలో మహిళలు



కాజీపేట భ్రమరాంభిక మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో..